


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891- 2844000

17 to 23 ఏప్రిల్ 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 1 | సంచిక : 11 | పేజీలు :6


జాబ్‌మేళా

- 206లకు పైగా కంపెనీలు
- ఉద్యోగాలు రానివారు నిరాశ చెందొద్దు
- జాబ్ మేళా నిరంతర ప్రక్రియ
- రాజ్య సభ సభ్యుడు విజయసాయిరెడ్డి

# చారిత్రాత్మకం





**ఏయూ న్యూస్, ఏప్రిల్** : రాష్ట్రంలో ఒక రాజకీయ పార్టీ సామాజిక బాధ్యతతో జాబ్ మేళాలు నిర్వహించడం చారిత్రాత్మకమని రాజ్యసభ సభ్యుడు వి. విజయ సాయి రెడ్డి అన్నారు. ఏప్రిల్ 23న ఏయూ కాన్వొ కేషన్ హాల్‌లో డిజిటల్ విధానంలో జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ రాష్ట్రంలో జాబ్‌మేళాలు నిర్వహించి, యువతకు ఉపాధి కల్పించడం చారిత్రాత్మక మన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మూడు ప్రాంతా ల్లో పెద్ద ఎత్తున కంపెనీలు రప్పించి జాబ్ మేళాలు నిర్వహించేం దుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తలపెట్టారన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే తిరుపతి లో జాబ్‌మేళాను విజయ వంతంగా నిర్వహించామ న్నారు. ఏప్రిల్ 23, 24న తేదీల్లో విశాఖలో నిర్వహిస్తున్నామన్నారు. అవసరమ నుకుంటే ఈ జాబ్ మేళాను మరో రోజు పొడిగిస్తా మని తెలిపారు. జాబ్ మేళా ఒక సామాజిక బాధ్యతగా భావించి ముఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమం

మిగతా 2 వ పేజీలో

ఎన్ఇపి 2020కి

# ఏపీ ప్రభుత్వం కార్యరూపం

**యూజీసీ తొలి చైర్మన్‌ను అందించిన ఘనత ఏయూదే**

**విశ్వవిద్యాలయాల్లో డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేయండి**

**ఏయూను సందర్శించాలని ఆహ్వానం**

**యూజీసీ చైర్మన్‌తో వర్చువల్ సమావేశంలో ఏయూ వీసీ పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**



ఏయూ న్యూస్, ఏప్రిల్ : నూతన విద్యా విధానం 2020ని పూర్తిస్థాయి లో ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాల యాలు అమలు జరుపుతున్నాయని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఏప్రిల్ 18 దయం యూజీసీ చైర్మన్ ఆచార్య మామిడాల జగదీష్ కుమార్ వర్చు వల్ విధానంలో ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వ

మిగతా 2 వ పేజీలో

# దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డికి ఘన నివాళులు





**ఏయూ న్యూస్, ఏప్రిల్:** ఏయూ వేదికగా వైఎస్ఆర్ మెగా జాబ్ మేళాకు విచ్చేసిన రాజ్యసభ సభ్యుడు వి. విజయసాయిరెడ్డి ముందుగా ఏయూ పరిపాలన విభాగం వద్ద ఉన్న దివంగ త ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజ శేఖరరెడ్డి విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పిం చారు. మంత్రి గుడివాడ అమర్ నాథ్ కూడా వైఎస్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బి. సత్య వతి, ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, రెక్టార్ ఆచార్య కె. సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఈసీ మెంబర్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్, మేయర్ హరివెంకట కుమారి, ఎమ్మెల్సీ లు వరదు కళ్యాణి, వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం స్నాతకోత్సవం మందిరంలో వైఎస్ఆర్ మెగా జాబ్‌మేళాను ప్రారంభించారు.

మొదటి రోజు

వార్త 3 వ పేజీలో

# జాబ్ మేళా సక్సెస్

**13,663 మందికి ఉద్యోగాలు**

**ముంబాయికి చెందిన హ్యాపీయస్ట్ మైండ్స్ కంపెనీ అత్యధికంగా రూ.12 లక్షల వార్షిక ప్యాకేజీ**

**తరువాత స్థానంలో 10 లక్షల వార్షిక ప్యాకేజీ**



## జాబ్ మేళా చారిత్రాత్మకం

▶▶ మొదటి పేజీ తరువాయి







మేళా నాగార్జున యూనివర్సిటీలో నిర్వహిస్తామని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమైన సమావేశాల్లో తలపెట్టారన్నారు. మూడో జాబ్ పాల్గొనేందుకు ఢిల్లీ వెళు



తున్న కారణంగా ఒక వారం వాయిదా వేశామని తెలిపారు. ప్రొఫెసర్ స్టీఫెన్ చెప్పినట్లు యువత ఇంటికి దీపం వంటివారని, అటువంటి దీపాలను తయారు చేసేదే విద్యాలయం అని కొనియాడారు. యువతకు మెరుగైన ఉద్యోగాలు కల్పించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో 4 నుండి 5 లక్షలమందికి ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. ప్రభుత్వ రంగంతో పాటు, ప్రైవేటు రంగంలో కూడా యువతకు ఉద్యోగావ కాశాలు కల్పించేందుకే ఈ జాబ్‌మేళా ఏర్పాటు చేశామ న్నారు. చదువు పూర్తైనవారెవరూ నిరుద్యోగులుగా ఉండ కూడదన్నదే ముఖ్యమంత్రి ధ్యేయమని తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఉద్యోగాలు రానివారెవరూ నిరాశ చెందవద్దని, జాబ్ మేళా నిరంతర ప్రక్రియ ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పిం చే వరకూ జాబ్ మేళా కొనసాగుతుందని తెలిపారు. ఇక్కడ జాబ్ మేళా నిర్వహించేందుకు మిలీనియం సీఈఓ శ్రీధర్‌రెడ్డి, ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, ఏయూ ఈసీ మెంబర్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్ విశేషమైన కృషి చేశారన్నారు. రెవెన్యూ, పోలీసు, మున్సిపలిటీ, ఏయూ ఆచార్యులు, సహకారం అందించిన వారందరినీ అభినం దించారు. ఇక్కడ 208 కంపెనీల ప్రతినిధులు 9 సెక్టార్లు, 13 బ్లాకుల్లో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నారన్నారు. నిరుద్యో గులు వారికి ఆసక్తిగల కంపెనీలను ఎన్నుకొని మూడు, లేదా నాలుగు రెజ్యూమ్‌లతో ఇంటర్వ్యూలకు హాజరు కావాల న్నారు. జాబ్ మేళాకు వచ్చిన వారికి ఎటువంటి అసౌకర్యం కలగ కుండా



850 మంది వలంటీర్లను నియమించామని తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యేవారు వాస్తవాలను తెలియజేస్తే వారికి ఆసక్తి కలిగిన ఉద్యోగాల్లో నియామకానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ పోజిటివ్ ఏటి ట్యూడ్‌తో ఉండాలని, వచ్చిన అవకాశాలను అందిపుచ్చు కోవాలని సూచించారు. విజయం అంతిమం కాదు, పరాజయం ప్రాణాంతకం కాదు అనే విన్సెంట్ చర్చిల్ మాటలను గుర్తు చేశారు. అంతకు ముందు మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వలంటీర్ల వ్యవస్థ, సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి లక్షల మందికి ఉపాధి కల్పించారు. తిరుపతి లో ఏర్పాటు చేసిన జాబ్ మేళాలో సుమారు 5వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించారన్నారు. రాష్ట్రంలో ఈ జాబ్ మేళా ఏర్పాటుకు కర్త, కర్మ, క్రియ విజయసాయిరెడ్డి గారే అన్నారు. నిరుద్యోగ యువకులు ఈ జాబ్‌మేళాను సద్విని యోగం చేసుకోవాల న్నారు.

ఏయూ ఈసీ మెంబర్ జేమ్స్ స్టీఫెన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ సత్యవతమ్మ, మేయర్ హరివెంకట కుమారి, జెడ్‌పీ ఛైర్‌పర్సన్ సుభద్ర, ఎమ్మెల్సీలు వరదు కళ్యాణి, వంశీకృష్ణ శ్రీనివాసరావు, బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ సుధాకర్, ఎమ్మెల్యే నాగిరెడ్డి, ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఏయూ రిజిస్ట్రార్ వి.కృష్ణమోహన్, రెక్టార్ ఆచార్య కె.సమత, ఈసీ మెంబర్ ఆచార్య శోభశ్రీ, డాక్టర్ కృష్ణమంజరి పవార్, సీడీసీ డీన్ ఆచార్య సత్యనారాయణ, ఆచార్య ఎన్ఏడీ పాల్, ఆచార్య షారోన్ రాజుపాల్గొన్నారు.









## ఎన్ఇపి 2020ని ఏపీ ప్రభుత్వం కార్యరూపంలో చూపింది

▶▶ మొదటి పేజీ తరువాయి

విశ్వవిద్యాలయాల ఉపకులపతులతో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా సమావేశంలో ఏయూ వీసీ పాల్గొని ప్రసంగించారు. యూజీసీ తొలి చైర్మన్‌గా ఆచార్య వి.ఎస్ క్రిష్ణను ఏయూ అందించిందన్నారు. అదే విధంగా తెలుగు వ్యక్తిగా యూజీసీ చైర్మన్ స్థానాన్ని అందుకోవడం పట్ల అభినందనలు తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే దార్శనికతతో విద్యా వ్యవస్థలో సంస్కరణలకు నాంది పలికారన్నారు. నైపుణ్య శిక్షణ, నాలుగేళ్ల డిగ్రీ విద్య, స్టార్టప్, ఇంక్యుబేషన్ కేంద్రాలు నెలకొల్పడం వంటివి ఎన్ఇపి 2020 కంటే ముదుగానే ఏపీలో ప్రారంభం కావడం జరిగిందాన్నరు. నూతన విద్య విధానంలో పేర్కొన్న అంశాలలో దాదాపు 90 శాతం అప్పటికే ఏపీలో అమలులో ఉన్నాయ న్నారు. దార్శనిక నిర్ణయాలు తీసుకునే ముఖ్యమంత్రి నేతృత్వంలో సమర్థత కలిగిన ఉన్నత విద్యా మండలి చైర్మన్ రాష్ట్రంలో విద్యారంగాన్ని సమున్నతంగా తీర్చిదిద్దుతు న్నారన్నారు. నూతనంగా డిజిటల్ యూనివర్సిటీని నెలకొల్పాలనే ఆలో చనకు ప్రత్యామ్నా యంగా ప్రస్తుం ఉన్న విశ్వవిద్యాల యాలలో ఒకటి ఎంపిక చేసుకుని దానిని డిజిటల్ యూనివర్సిటీగా మార్పుచేస్తే నిర్ధేశిత లక్ష్యాలను త్వరగా అందుకోవడం సాధ్య పడుతుందన్నారు. విశ్వవిద్యాల యాల్లో డిజి టల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేయడానికి యూజీసీ సహకారం అందించాలని సూచించారు. ఏయూలో జరుగుతున్న అభివృద్ధిని ప్రత్యక్షంగా పరిశీలిం చాలని, ఏయూకు రావాలని ఆహ్వానించారు. దీనిని స్వాగతించిన యూజీసీ చైర్మన్ ఏయూను సందర్శిస్తామన్నారు.

## ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ బ్రోచర్ ఆవిష్కరణ

ఏయూ న్యూస్, ఏప్రిల్ : ఆంధ్ర విశ్వవిద్యాలయంలో విఇన్ఫో టెక్నాలజీస్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ బ్రోచర్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఏప్రిల్ 13న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విఇన్ఫో టెక్నాలజీస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సాయికుమార్ మాట్లాడుతూ నిరుద్యోగులకు ఆరు నెలల వ్యవధిగల శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు.




## ఏయూ ప్రొఫెసర్‌కు ఐపి రికగ్నేషన్ అవార్డు

ఏయూ న్యూస్, ఏప్రిల్ : ఏయూ ప్రొఫెసర్ హనుమంతు పురుషోత్తంనకు ఐపి రికగ్నేషన్ అవార్డు లభించింది. ఇంటలెక్చ్యువల్స్ ఆపర్టీ టాలెంట్‌సెర్చ్ ఎగ్జామినేషన్ అకాడమీ, ఫెడరేషన్



ఆఫ్ ఇండియా చాంబర్స్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ సంయుక్తంగా ఈ అవార్డు ప్రాదానం చేశారు. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి మహేందర్ చేతుల మీదుగా ఈ అవార్డును ఆయన అందుకున్నా రు. అవార్డు అందుకున్న పురుషోత్తంను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జ.ఇడి ప్రసాదరెడ్డి ఏప్రిల్ 21న తన ఛాంబర్‌లో అభినందించారు. ఈయనతో పాటు రిజిస్ట్రార్ వి. కృష్ణమోహన్ కూడా ఉన్నారు.

### పూర్వ విద్యార్థితో ఒక మాట

ANDHRA UNIVERSITY ALUMNI AAA ASSOCIATION

## చదివితే ఏయూలోనే చదవాలి

ఏయూ న్యూస్, ఏప్రిల్ : చదివితే ఆంధ్రా యూనివర్సిటీలోనే చదవాలి. అక్కడ సీటు దొరకడం ఒక వరం అని ప్రముఖ న్యాయవాది బి. సత్య నారాయణ అన్నారు.

ఆంధ్రా యూనివర్సిటీ మెకానికల్ ఇంజినీరింగ్‌లో ఐదో బ్యాచ్ చదివాను. ఒక కార్పొరేట్ కంపెనీలో ఇంజనీరింగ్ అధికారిగా పని చేసి 1992లో స్వచ్ఛంద పదవీ విరమణ చేశాను. న్యాయవాద వృత్తిపై ఆసక్తితో 1998లో ఏయూలో కాలేజి ఆఫ్ లాలో బీఎల్ చేశాను. 2002 నుండి న్యాయవాద వృత్తి ప్రారంభించాను. అనంతరం ఎంఎల్ చేశాను. 2006లో ఇదే కళాశాలలో ఎనర్జీలాలో పరిశోధన చేసి, పీహెచ్‌డీ పట్టా పొందాను. ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల గెస్ట్ లెక్చరర్‌గా చేసేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. మా టీచర్ ఆచార్య బి.ఎస్. ప్రకాశ రావు మాకు అందించిన సహకారం మరువలేనిది. అలాగే ప్రొఫెసర్ ఎస్. సుమిత్ర, ఆచార్య రాజేంద్ర ప్రసాద్ తదితరులు ఎంతగానో సహకారం అందిం చారు. వారు బోధించే తీరు నేటి తరం ఆదర్శంగా తీసుకో వాల్సి ఉందన్నారు. న్యాయ కళాశాలలో విద్యాభ్యాసం చేసే సమయంలో క్రమ శిక్షణ, విధేయత, చిత్తశుద్ధి, ఆచార్యుల పట్ల గౌరవం ప్రతిబింబించే విధంగా నడుచుకు న్నానన్నారు. ఇప్పటికీ వారంటే ఎంతో గౌరవం అన్నారు. తాను న్యాయాది కారిగా ఉన్నందున వర్సిటీలో న్యాయ సలహాలు, అందించేందుకు ముందుం టానన్నారు. అలాగే పూర్వ విద్యా ర్థుల ఆత్మీయ కలయిక ప్రతి ఏటా డిసెంబర్ లో జరుగుతున్న నేపథ్యం లో తమ అనుభవాలను ఒకరి తో ఒకరు పంచుకుంటా మన్నారు. నేటి తరం విద్యార్థు లు ఆచార్యుల పట్ల గౌరవ మర్యాదలతో నడుచుకోవాలని, అటువంటి వారు ఉన్నత స్థానాలు అధిరోహించగలరని ఆచార్యులే విద్యార్థులకు దిక్సూచిగా ఉండి వారిని సన్మార్గంలో ప్రతిభావంతులుగా నడిపిస్తారని పేర్కొన్నారు.



న్యాయవాది బి. సత్యనారాయణ

# ఐఎస్‌పిఎస్ ఫెలోగా ఆచార్య శ్రీనివాసరావు



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్రవిశ్వ విద్యాలయం సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్, స్టాటస్టిక్స్ విభాగం సీనియర్ ఆచార్యులు కె. శ్రీనివాసరావును ఇండియన్ సొసైటీ ఆఫ్ ప్రాబబులిటీ అండ్ స్టాటస్టిక్స్(ఐఎస్‌పిఎస్) ఫెలోగా గౌరవించింది. ప్రోబబులిటీ స్టాటస్టిక్స్ రంగంలో ఆచార్య శ్రీనివాసరావు అందించిన విశిష్ట సేవలను గుర్తిస్తూ ఐఎస్‌పిఎస్ ఫోలోగా గౌరవిస్తూ ఉత్తర్వులు అందించింది. ఆచార్య కె. శ్రీనివాసరావు 37 సంవత్సరాలుగా బోధన, పరిశోధన రంగాలలో సేవలు అందిస్తున్నారు. గణితం, సాంఖ్యాక శాస్త్రాలలో అపారమైన జ్ఞానం కలిగి ఉన్నారు. ఐఎస్‌పిఎస్ నుండి 2016లో డిస్టింగ్విష్డ్ ప్రొపె.సర్ అవార్డు, 2010లో ఏపీ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఫెలోగా, 2016లో ఓఆర్‌ఎస్‌ఐ ఫెలోగా గుర్తింపు పొందారు. ఇప్పటి వరకూ 237 పరిశోధనా పత్రాలను వివిధ జాతీయ, అంతర్జాతీయ జర్నల్‌లో ప్రచురించారు. ఆచార్య శ్రీనివాస రావు పర్యవేక్షణలో ఇప్పటి వరకూ 55 మంది పరిశోధన జరిపి డాక్టరేట్‌లు సాధించారు. ఇప్పటి వరకూ 13 పరిశోధన ప్రాజెక్టులను ఆయన పూర్తి చేశారు.

ఆచార్య శ్రీనివాసరావు 2019-20లో ఐఎస్‌పిఎస్ అధ్యక్షుడిగా, ఓఆర్‌ఎస్‌ఐ ఉపాధ్యక్షుడిగా 2011-12లో జెఐఎస్‌పిఎస్ చీఫ్ ఎడిటర్‌గా 2010-2018లో ఓంసెర్ఛ్ ఉపాధ్యక్షుడిగా, 2014-2018 సంవత్సరాల్లో సేవలు అందించారు. ఏయూ స్టాటస్టిక్స్ విభాగాధిపతిగా నాక్ స్టీరింగ్ కమిటీ ఛైర్మన్‌గా యూజీసీ డైరెక్టర్‌గా, ఏపిఆర్ సెట్ కన్వీనర్‌గా, ఏపిసెట్ మెంబర్ సెక్రటరీగా సేవలు అందించారు.

జలశక్తి అభియాన్
# నోడల్ ఆఫీసర్‌గా ఆచార్య హరనాథ్



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో జలశక్తి అభియాన్, క్యాచ్ ద రెయిన్ ప్రోగ్రాం నోడల్ అధికారిగా ఏయూ సోషల్ వర్క్ విభాగం ఆచార్యులు ఎస్. హరనాథ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ నుంచి ఉత్తర్వులను హరానాథ్ స్వీకరించారు. ఆంధ్రవిశ్వ విద్యాలయం అనుబంధ కళాశాలల్లో జలశక్తి అభియాన్, క్యాచ్ ద రెయిన్ ప్రోగ్రాం పై అవగాహన కల్పిస్తూ గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో నీటి వనరుల సంరక్షణపై చైతన్యం కలిగించే కార్య క్రమాలను చేపడతారు. ప్రజలను సమాయత్తం చేస్తూ నీటి వనరులను సమర్ధవంతంగా, సంపూర్ణంగా వినియోగించుకునే దిశగా నడిపించ డానికి కృషిచేస్తారు. ఈ సందర్భంగా ఆచార్య హరనాథ్‌ను వర్సిటీ ఆచార్యులు అభినందించారు.

# రిజిస్ట్రార్‌కి అభినందనల వెల్లువ



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్రవిశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్‌ను పలువురు అభినం దించారు.

ఏప్రిల్ 20న జిస్ట్రార్ ను కార్యాలయంలో కలసి ఆయన పనితీరును ప్రశంసిస్తూ సత్కరించారు. కార్యక్రమంలో బిర్లా కంపెనీ బ్రాంచి మేనేజరు సతీష్ బాబు, విజయనగరం జిల్లాకు చెందిన సి.హెచ్ ప్రసాద రావు, గుగ్గిలపు నరసింగరావు ఉన్నారు.

# తొలి రోజు జాబ్‌మేళా సక్సెస్

**13,663 మందికి ఉద్యోగాలు**

**ముంబాయికి చెందిన హ్యాపీయస్ట్ మైండ్స్ కంపెనీ అత్యధికంగా రూ.12 లక్షల వార్షిక ప్యాకేజీ**

**తరువాత స్థానంలో 10 లక్షల వార్షిక ప్యాకేజీ**



ఇంటర్వ్యూ ప్రక్రియను పరిశీలిస్తున్న ఎంపీ విజయసాయిరెడ్డి వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి

**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో విశాఖపట్నంలో నిర్వహించిన వైఎస్సార్ మెగా జాబ్ మేళా మెదటి రోజు మెగా సక్సస్ సాధించింది. ఏకంగా 13,663 మందికి వివిధ కంపెనీలలో ఉద్యోగాలు లభించడంతో ప్రారంభించి మొదటి రోజే రికార్డు సృష్టించింది. ఈ మేరకు ఆంధ్ర యూనివర్శిటీ స్నాతకోత్సవ మందిరంలో శనివారం సాయంత్రం ఎంపిక కాబడ్డ అభ్యర్ధులకు రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రదాన కార్యదర్శి విజయసాయి రెడ్డి నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా విజయసాయి రెడ్డి మాట్లాడుతూ జాబ్‌మేళా మొదటిరోజే రికార్డు స్థాయిలో విజయం సాధించిందని అన్నారు. గత రెండు సంవత్సరాలలో కోవిడ్ ప్రభావంతో ఎంతో మంది ఉద్యోగాలు కోల్పోయారని, మరెంతో మంది నిరుద్యోగులుగా మిగిలిపోయారని, అనేక ఫ్యాక్టరీలు మూతపడ్డాయని తద్వారా ఆర్ధిక వ్యవస్థ కుంటుపడిందని అన్నారు. కోవిడ్ నుండి ఇప్పడిప్పుడే పుంజుకొని దేశం, రాష్ట్రం ప్రగతిపథంలో నడుస్తుందని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్క నిరుద్యోగికీ ఉద్యోగం కల్పించాలనే లక్ష్యంతో వైఎస్సార్సిపి సామాజిక బాద్యతగా తీసుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో జాబ్ మేళాలు నిర్వహిస్తోందని అన్నారు. విశాఖ జాబ్ మేళాకు మొత్తం 77 వేల మంది రిజిస్టర్ చేసుకున్నారని అందులో మొదటి రోజు జరిగిన ఎంపిక ప్రక్రియ ద్వారా 13,663 మంది ఉద్యోగాలు పొందటం , వివిధ ప్రఖ్యాత ఐటి కంపెనీలకు 782 మంది ఎంపిక కావడం సంతోషంగా ఉందని చెప్పారు. ముంబాయ్ కి చెందిన హ్యాపీయస్ట్ మైండ్స్ సంస్థ శ్రీనివాస్ అనే యువకుడికి అత్యదికంగా రూ12 లక్షల వార్షిక ప్యాకేజీతో అభ్యర్దులను ఎంపిక చేసిందని, హెచ్.సి.ఎల్ కంపెనీ రూ10 లక్షల వార్షిక ప్యాకేజీతో పలువురిని ఎంపిక చేసిందని అన్నారు. కేంద్రం అధికారిక లెక్కలు ప్రకారం నిరుద్యోగంలో మెదటి 13 స్థానాలలో ఆంధ్రప్రదేశ్ లేదని, ఆంధ్రప్రదేశ్ లోనిరుద్యోగం కేవలం 5.4% మాత్రమే ఉందని అదికారిక లెక్కలు చెబుతున్నాయని, ఎంప్లాయ్ మెంట్ కార్యాలయంలో రిజిస్టర్ చేసుకోని వారు ఎక్కువ మందే ఉంటారని అన్నారు. మొదట రెండు రోజుల పాటు నిర్వహించతలపెట్టినా అవసరమేరకు మూడవరోజుకు పొడిగిస్తామని అన్నారు. జాబ్ మేళాలో దివ్యాంగులకు, అనాధ శరణాలయంలో చదువుకుంటున్న యువతకు ఉద్యోగాలు లభించడంతో వారు పెద్ద ఎత్తున సంతోషం వ్యక్తం చేసారు.


ఇంటర్వ్యూకు హాజరైన యువతీ యువకులు

### పచ్చ బ్యాచ్ నోటికి తాళం

వైఎస్సార్ మెగా జాబ్ మేళా నిర్వహించిన మెదటి రోజే పెద్ద ఎత్తున విజయం సాధించడంతో జాబ్ మేళాపై అవాకులు, చెవాకులు పేలిన తేదేపా నాయకుల నోళ్లు మూతపడ్డాయని, ఈ జాబ్ మేళా మెగా సక్సస్ వారి విమర్శలకు చెంపపెట్టుగా నిలిచాయన్నారు . విమర్శలు సహేతుకంగా ఉండాలని, తమ ఉనికి కాపాడుకోవడానికి అర్దంలేని విమర్శలు చేయకూడదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెక్యూరిటీ ఉద్యోగాలని అవహేళన చేసిన పచ్చ బ్యాచ్ లక్షల జీతాలతో జాబ్ మేళాలో ఎంపిక కాబడ్డ యువతను చూడాలని అన్నారు. మద్యం సేవించి మాట్లాడుతున్నారని, తేదేపా నాయకుడు అయ్యన్నపాత్రుడు, బండారు సత్యన్నారాయణ, అతని కుమారుడు అప్పలనాయుడులు భూమికి భారమని, వారికి బ్రతకడానికి అర్హత లేదని అన్నారు. కార్యక్రమాన్ని పెద్దఎత్తున విజయవంతం చేసిన ఏయు విసి ప్రసాద్ రెడ్డి, మిలీనియం శ్రీధర్ రెడ్డి, రెవెన్యూ, పోలీస్, జివిఎంసి, ఇతర ప్రభుత్వశాఖల ఉద్యోగులకు ధన్యవాదములు తెలిపారు. అనంతరం ఎంపిక కాబడ్డ అబ్యర్దులు నియామక పత్రాలు అందించారు. కార్యక్రమంలో వివధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# యూనివర్సల్ టెస్టింగ్ మెషిన్ ప్రారంభం




**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్రా యూనివర్సిటీలో యూనివర్సల్ టెస్టింగ్ మెషిన్ 100 టి కెపాసిటీని వీసీ. ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి ప్రారంభించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, గవర్నమెంట్ స్పాన్సర్ చేసిన "ఫండ్ ఫర్ ఇంప్రూవ్ మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ఎఫ్‌ఐఎస్‌టి)" కార్యక్రమం కింద ఈ యంత్రాన్ని జపాన్ నుండి సేకరించిన ఈ మెషిన్‌ను ఏప్రిల్ 20న ప్రారంభించారు. భారతీయ కరెన్సఈ ప్రకారం ఈ యంత్రం ధర రూ.కోటి ఉంటుంది. డాక్టోరల్ డిగ్రీ స్థాయిలో, విద్యార్థులు, పండితుల థీసిస్ వర్క్‌ల కోసం, అధిక టెన్సైల్ స్టీల్, ఫ్లెక్చురల్ స్ట్రెంగ్త్, స్ట్రక్చరల్ ఎలిమెంట్స్ కోసం హై స్ట్రెంగ్త్ కాంక్రీటును పరీక్షించడానికి ఈ యంత్రం ఉపయోగపడుతుంది. ఈ యంత్రం 38 మిమీ వ్యాసం కలిగిన టోర్ స్టీల్ రాడ్‌లు మరియు 40 మిమీ సాదా రాడ్‌ల వరకూ, ఉక్కు కడ్డీలను పరీక్షించడం ద్వారా నిర్మాణ పరిశ్రమ అవసరాలను తీరుస్తుంది. ఈ యంత్రం ఒడిశా మరియు ఛత్తీస్‌గఢ్ వంటి ఇతర రాష్ట్రాలతో పాటు మొత్తం కోస్తా ఆంధ్ర ప్రాంతా నికి సేవలను అందించగలదు. రీసెర్చ్ పండితులు స్ట్రక్చరల్ స్టీల్, ఆర్‌సీసీ కాలమ్‌లు మరియు ఆర్‌సీసీ బీమ్‌లు, హై స్ట్రెంగ్త్ కాంక్రీట్ పై తమ పరిశోధన పనుల కోసం ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకుంటారు. స్ట్రెయిన్ కంట్రోల్ సిస్టమ్‌తో కూడిన కొత్త సదుపాయం ఖచ్చితంగా డిపార్ట్‌మెంట్ రీసెర్చ్ స్కాలర్‌లు చేపడుతున్న పరిశోధన పనులకు విలువను జోడిస్తుంది. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పేరి శ్రీనివాసరావు, ప్రొఫెసర్ సి.ఎన్.వి. సత్యనారాయణ రెడ్డి, విభాగాధిపతి ప్రొ.డి.ఎస్.ఆర్. మూర్తి, ప్రొఫెసర్ కె. రాంబాబు, ప్రొఫెసర్ కె. శ్రీనివాసరావు, ప్రొపె .సర్ షేక్ యజ్దానీతో పాటు సివిల్ ఇంజినీరింగ్ విభాగం అధ్యాపకులు, సాంకేతిక సిబ్బంది ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రొఫెసర్ సి.ఎన్.వి. సత్యనారాయణ రెడ్డి, విభాగాధిపతి ప్రొఫెసర్ డీఎస్ ఆర్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.







## ఇంజనీరింగ్ విద్యార్థులకు

# పూర్వ విద్యార్థుల కానుక

- త్వరలో పూర్వ విద్యార్థుల గోల్డెన్ జూబ్లీ వేడుకలు
- రూ.3.1కోట్లతో ఇంజనీరింగ్ విద్యార్థులకు వసతి గృహం
- వీసీ పీవీజీడీ ప్రసాదరెడ్డి భూమి పూజ
- 45 గదులు, గదికి 2 బెడ్లు నిర్మాణం
- గోల్డెన్ జూబ్లీ నాటికి నిర్మాణం పూర్తి

**ఏయూ న్యూస్, ఏప్రిల్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్ ప్రథమ బ్యాచ్ విద్యార్థులు గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహించనున్నారు. 1959లో మొదటి ఇంజనీరింగ్ విద్యార్థులు ఏయూ విద్యార్థుల అల్యూమ్నీ ఏర్పాటు చేశారు. ఈ అసోసియేషన్ పూర్వ విద్యార్థుల సంఘం పేరున 2014లో రిజిస్ట్రేషన్ చేశారు. ఆనాటి నుండి ఈ సంఘం తరపున పూర్వ విద్యార్థులు పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.40 నుండి 50 ఏళ్ల ఇండస్ట్రియల్ అనుభవం కలిగిన 950 మంది ఏయూ పూర్వ విద్యార్థులు ఈ సంఘంలో సభ్యులుగా ఉన్నారు. వీరిలో మదటి ఇంజనీరింగ్ బ్యాచ్ 1959 కి చెందిన పూర్వ విద్యార్థులు ప్రతి ఏటా ఏయూ వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో సమావేశం



అవుతున్నారు. ఈ సమావేశంలో ఏయూ అభివృద్ధికి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నా పూర్వ విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నారు. ఇందులో స్థానిక విద్యార్థులు ఎప్పటికప్పుడు వర్సిటీలో ఇంజనీరింగ్ తరగతులు బోదిస్తున్నారు. అలాగే వివిధ సదస్సులో ప్రత్యేక పాఠ్యాంశం బోధిస్తున్నారు. ఈ పూర్వ విద్యార్థులు అందరూ ప్రతిభ గల విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేసేందుకు ముందుకు వచ్చారు. ఈ స్కాలర్ షిప్‌ను గిఫ్ట్ టాపర్స్‌గా గుర్తించి, ఏడాదిలో 12 మందికి అందజేస్తున్నారు.

### రూ. 3.1 కోట్లతో ఇంజనీరింగ్ విద్యార్థులకు వసతి గృహం

పూర్వ విద్యార్థులు సేకరించిన నిధులలో రూ.3.1 కోట్లతో ఇంజనీరింగ్ విద్యార్థులకు వసతి గృహం నిర్మిస్తున్నారు. ఒక్కో రూముకు రెండు బెడ్లు చొప్పున 45 గదులు నిర్మిస్తున్నామన్నారు. అలాగే డైనింగ్ రూము, రిక్రియేషన్ రూము, రీడింగ్ రూము కూడా ఉన్నాయి. 18 నెలలో ఈ నిర్మాణం పూర్తి చేసి, ఏయూ యాజమాన్యానికి అందజేయనున్నారు. 1959 నుండి 2020, 2005 వరకూ ఫండ్స్ అందజేస్తున్న వారి పేర్లతో హాస్టల్లో శిలా ఫలకం ఏర్పాటు చేస్తామన్నారు. రూ.7.5 లక్షలు ఇచ్చిన పూర్వ విద్యార్థి పేరుతో పాటు ఆయన కుటుంబ సభ్యుల పేర్లను కూడా ఆయా గదుల వద్ద శిలా ఫలకం ఏర్పాటు చేస్తామన్నారు. ఇదే విధంగా ప్రతి రూముకు ఆయా దాతల పేర్లు నమోదు చేస్తామని తెలిపారు. పూర్వ విద్యార్థుల అసోసియేషన్‌లో రూ.1.9కోట్లు నిధులు ఉన్నాయన్నారు. ఏయూ ఇంజనీరింగ్ అల్యూమ్నీ అసోసియేషన్, అల్యుమ్ని హాస్టల్ కనస్ట్రక్షన్ ప్రెసిడెంట్ అండ్ కోఆర్డినేటర్ ఎం. విశ్వేశ్వరరావు తెలిపారు.



### హాస్టలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు

పూర్వ విద్యార్థులు నిర్మించే ఇంజనీరింగ్ హాస్టల్ వద్ద గ్రీన్ బెల్ట్ నిర్వహిస్తామని, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పనులు చేస్తామన్నారు. అలాగే ప్రత్యేకంగా భూగర్భ జలాలను ఫుల్‌ఫిల్ చేసేందుకు పలు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇవన్నీ ఆదునిక సాంకే తిక పరిజ్ఞానంతో నిర్వహిస్తామని పేర్కొన్నారు. అలాగే పూర్వ విద్యార్థులు అయిన తామంతా వర్సిటీ అభివృద్ధికి అన్ని విదాలా సహకరిం చేందుకు ముందుంటామని హామీ ఇచ్చారు.

### పూర్వ విద్యార్థుల వితరణలు

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ పూర్వ విద్యార్థులు గతంలో కూడా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. రూ.2.5 కోట్లతో డాక్టర్ వైవీఎస్ మూర్తి ఆడిటోరియం నిర్మించారు. 1981-85 బ్యాచ్ విద్యార్థులు రూ.70లక్షలతో ఏయూ హాస్పిటల్‌లో నిర్మించారు. జి.మల్లికార్జునరావు (జి.ఎం.ఆర్) ఇచ్చిన రూ.10 లక్షల విరాళంతో ఏయూ టీచర్స్ అసోసియేషన్ కార్యాలయం నిర్మించామన్నారు.





# ఉత్తరాంధ్ర యువతకు ఉపాధి మార్గం




## 23, 24 తేదీల్లో ఏయూ వేదికగా మెగా జాబ్ మేళా
## హాజరవుతున్న 206 సంస్థలు
## 9 బ్లాకుల్లో నియామక ప్రక్రియ ఏర్పాట్లు

**ఏయూ న్యూస్, ఏప్రిల్:** ఉత్తరాంధ్ర యువతకు ఉపాధిని కల్పించే కార్యక్రమం జరుగుతోంది. ఈ నెల 23,24 తేదీలలో ఆంధ్రవిశ్వ విద్యాలయం వేదికగా మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు. వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు వి. విజయసాయి రెడ్డి సారధ్యంలో మెగా జాబ్‌మేళాలు ఏర్పాట్లు పూర్తవుతున్నాయి. ఇప్పటికే 50 వేలకు పైగా యువత తమ పేర్లు నమోదు చేసుకున్నారు. దీనికి అనుగుణంగా విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురవకుండా అధికారులు ప్రణాళికా బద్ధంగా అవసరమైన ఏర్పాట్లను చేస్తున్నారు. జాబ్ మేళా వివరాలను సమన్వయకర్త ఆచార్య బి. మోహన వెంకట రామ్ తెలియజేశారు.

### 9 బ్లాకుల్లో నియామక ప్రక్రియ....

ఉద్యోగ నియామకాలు జరిపే సంస్థల ఆధారంగా బ్లాకులలో నియామకాలకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. మెరైన్ ఇంజనీరింగ్ విభాగంలో టెక్స్‌టైల్ రంగాలకు సంబంధించిన నియామకాలు జరుపుతారు. దీనికి 10 సంస్థలు, ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్, ఎంటర్‌టైన్‌మెంట్ రంగాలకు జియో ఇంజనీరింగ్ విభాగం కేటాయించారు. ఇక్కడ 7 సంస్థలు, ఇన్ఫర్మేషన్ టెక్నా లజీ విభాగానికి కంప్యూ టర్ సైన్స్, మెటలర్జీ, ఈసిఈ విభాగాలను ఎంపిక చేశారు. వీటిలో 38 సంస్థలు, రిటైల్, సేల్స్ మార్కెటింగ్, రియల్ ఎస్టేట్ రంగాలకు ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ లెక్చర్ హాల్ కాంప్లెక్స్‌లో 32 సంస్థలు, మానుఫాక్చరింగ్ రంగానికి ఇనుస్ట్రుమెంటేషన్ 12 సంస్థలు, ఆటోమోటివ్ సెక్టార్‌కు కెమికల్ ఇంజనీరింగ్, ప్లేస్‌మెంట్ సెల్ కేటాయించగా ఇక్కడ 13 సంస్థలు, ఫార్మ, ఫార్మసీ రంగాలకు ఇంజనీరింగ్ కళాశాల ప్రధాన భవనం కేటాయించగా 11 సంస్థలు ,ఇన్సూరెన్స్, ఎన్‌బిఎఫ్‌సి, బ్యాంకిగ్, బిపిఓ రంగాలకు ఎకనామిక్స్, ఐఏఎస్‌ఇ భవనాలను కేటాయించగా 29 సంస్థలు, ఎడ్యుకేషన్, లాజిస్టిక్స్, సెక్యూరిటీ, హెల్త్‌కేర్, హాస్పిటాలిటీ రంగాలకు ఏయూ దూరవిద్య కేంద్రం కేటాయించగా 30 సంస్థలు హాజరవుతున్నాయి.

### విస్తృత ఏర్పాట్లు.....

ఉత్తరాంధ్ర విద్యార్థులకు, యువతకు ఉపయుక్తంగా నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతీ భవనం వద్ద నియామకం జరిపే సంస్థలు, జాబ్ రోల్స్, విద్యార్హతలు తదితర వివరాలు ఉంచడం జరుగుతుంది. అదే విధంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వెబ్‌సైట్ www.ysrcpjobfairuttarandhra.com లో పూర్తి సమాచారం పొందుపరిచారు. విభాగాల వారీ నియామకాలు జరిపే సంస్థలు, ఖాళీల సంఖ్య, జాబ్ రోల్, కావలసిన విద్యార్హతలు తదితర సమగ్ర వివరాలు వెబ్‌సైట్‌లో ఇప్పటికే పొందుపరిచారు. అదే విధంగా తమకు ఉపాధిని కల్పించే సంస్థ ఇంటర్వ్యూ చేసే విభాగానికి వెళ్లవలసిన గూగుల్ మ్యాప్ సైతం దీనిలో మనకు కనిపిస్తుంది. తద్వారా సులభంగా ఆయా విభాగాలకు అభ్యర్థులు చేరుకోవడం సాధ్యపడుతుంది.

### హెల్ప్‌డెస్కులు... క్యూఆర్ కోడ్....

ఇంటర్వ్యూలు జరిగే ప్రాంతాలలో ప్రత్యేకంగా హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ఉద్యోగార్థులకు ఎటువంటి సందేహం, అవసరం వచ్చినా వీరు తమ సేవలు అందిస్తారు. ప్రతీ విభాగంలో జరిగే ఇంటర్వ్యూల ప్రక్రియకు సంబంధించి ప్రత్యేకంగా ఒక క్యూ ఆర్ కోడ్‌ను రూపొందించారు. దీనిని స్కానింగ్ చేయగానే ఆ రంగానికి సంబంధించిన సంస్థల వివరాలు, ఇంటర్వ్యూ జరిగే ప్రాంతం తదితర సమాచారం చిటికెలో లభిస్తుంది.

### ప్రారంభోత్సవం కొద్దిసమయమే....

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన చేయడం ప్రధాన ఉద్దేశంగా ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా జాబ్‌మేళా ప్రారంభోత్సవాన్ని నిర్థిష్ట సమయానికి పరిమితం చేస్తున్నారు. జాబ్ మేళాను ప్రారంభించిన అనంతరం ఎంపీ వి.విజయ సాయి రెడ్డి ప్రసంగిస్తారు. ఎక్కువ సమయాన్ని విద్యార్థులకు, అభ్యర్థులకు ఉపయుక్తంగా నిలపాలని ఈ నిర్ణయం తీసుకున్నారు.




## ఐఐఎం విద్యార్థుల అధ్యయనం

**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విశాఖపట్నం విద్యార్థులు జాబ్ మేళాను ఒక ప్రాజెక్టుగా అధ్యయనం చేయాలని భావిస్తున్నారని, దీనికి అనుమతి ఇచ్చామని ఆచార్య బి.మోహన్ వెంకటరావమ్ తెలపారు. పరిశ్రమల అవసరాలు, అవకాశాలు, విద్యార్థుల నైపుణ్యాలు, సామర్థ్యాలు తదితర అంశాలను అధ్యయనం చేస్తారన్నారు.

విద్యార్థులకు అవకాశం :జాబ్‌మేళాలో వలంటీర్లుగా సేవలు అందించే విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన ఏర్పడుతుందన్నా రు. వివిధ సంస్థల ఉన్నతాధికారులతో సమన్వయం చేయడం, పరిశ్రమల అవసరాలను, జాబ్ స్కిల్స్ తెలు సుకునే అవకాశం కలుగుతుందన్నారు. భవిష్యత్తులో వీరు ఉద్యోగాలకు ఇంటర్వ్యూలకు వెళ్లే సమయంలో పూర్తి ఆత్మవిశ్వాసంతో అడుగేసే అవకాశం కలుగు తుందన్నారు. కార్యక్రమాన్ని ఈ నెల 22న ఎంపి వి.విజయసాయిరెడ్డి ప్రత్య క్షంగా పరిశీలించి పూర్తి వివరాలను మీడి యాకు వెల్లడించే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో సమన్వయకర్త ఆచార్య బి.మోహన వెంకటరామ్, శ్యామ్ ప్రసాద్‌రెడ్డి, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, ఆచార్య వజీర్ మహ్మద్, సి.ఎన్.వి సత్య నారాయణ రెడ్డి, ఎన్.ఎం యుగంధర్, ఎన్.విజయ మోహన్, రమణ ఏయూ ఇంజినీర్ శంకర రావు పాల్గొన్నారు.



## ఈ వారం డాక్టరేట్లు

### కెమిస్ట్రీ విభాగంలో చలగాలికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్రా యూనివర్సిటీ పీఎన్‌సీఓ విభాగంలో పరిశోధన చేసిన చల్లగాలి వెంకటేశ్వరరావుకు పీహెచ్‌డీ అవార్డు అభించింది. ఆచార్య పి.శ్యామల, ఆర్ మురళీకృష్ణ పర్యవేక్షణలో ఈయన పరిశోధన విజయవంతంగా పూర్తి చేశారు. ఇన్‌ఫ్లూయన్స్ ఆఫ్ జియోమోర్‌పోలజికల్, ఫీచర్స్ అండ్ ఆక్వా కల్చర్ ఆన్ హైడ్రో కెమిస్ట్రీ ఆఫ్ గోదావరి ఏస్చ్యూరి ఇండియా అనే అంశంపై విజయవంతంగా పరిశోధన చేశారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద్‌రెడ్డి పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందించి, అభినందనలు తెలిపారు.

## ఐకాన్ -కె.ఎస్.రావు 2022 అంతర్జాతీయ సదస్సు బ్రోచర్‌ఆవిష్కరణ



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్రా యూనివర్సిటీ స్టాటిస్టిక్స్ విభాగం మరియు పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ సంయుక్తంగా నిర్వహించనున్న ఐకాన్ కె.ఎస్.రావు 2022 అంతర్జాతీయ సదస్సుకు సంబంధించిన బ్రోచర్ ను యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద్ రెడ్డి తన చాంబర్ లో ఆవిష్కరించడం జరిగింది. యూనివర్సిటీ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె. శ్రీనివాసరావు గారు 'స్టాటస్టిక్స్ మరియు ఆపరేషనల్ రీసెర్చ్' రంగాలలో అందించిన విశేష సేవలకు గౌరవార్ధంగా నిర్వహించనున్న ఈ సదస్సు జూలై 29–30, 2022 తేదీలలో "డేటా సైన్స్ అండ్ బిగ్ డేటా ఎనాలసిస్ యూజింగ్ ఆర్" అంశంపై నేషనల్ వర్క్ షాప్, అనంతరం జూలై 31 ఆగస్టు 01 తేదీలలో "నాలెడ్జ్ డిస్కవరీస్ ఆన్ స్టాటిస్టికల్ ఇన్నోవేషన్స్ అండ్ రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ ఆప్టిమైజేషన్" (ఐకాన్, కె.ఎస్.రావు) అంశంపై అంతర్జాతీయ సదస్సు నిర్వహించనున్నారు. స్టాటిస్టిక్స్ విభాగాధిపతి, పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ హానరరీ డైరెక్టర్ ఆచార్య బి. మునిస్వామి ఈ అంతర్జాతీయ సదస్సుకు ఆర్గనైజింగ్ సెక్రటరీ గా వ్యవహరించనుండగా, ఇంటర్నేషనల్ ఇండియన్ స్టాటిస్టికల్ అసోసియేషన్ (ఐ.ఐ.ఎస్.ఎ.), ఇండియన్ సొసైటీ ఫర్ ప్రాబబిలిటీ అండ్ స్టాటస్టిక్స్ (ఐ.ఎస్.పి.ఎస్), ఆపరేషనల్ రీసెర్చ్ సొసైటీ ఆఫ్ ఇండియా (ఓ.ఆర్.ఎస్.ఐ.), సొసైటీ ఆఫ్ స్టాటిస్టిక్స్, కంప్యూటర్ అండ్ అప్లికేషన్స్ (ఎస్.ఎస్.సి.ఎ.) తదితర సంస్థలు భాగస్వామ్యం కానున్నాయి. ప్రొఫెసర్. కె. నిరూపమ దేవి, డాక్టర్. ఎల్. వెంకటేశ్వర రావు, కెప్టెన్ ప్రొఫెసర్. ఎన్. రామకృష్ణ, డాక్టర్. ఎ. శ్రీధర్, కె. యోగేంద్ర తదితరులు ఈ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మెగా జాబ్ మేళా విజయవంతం

## జాబ్ మేళా చిత్ర మాలిక














### రాష్ట్ర స్థాయి వాడో కై కరాటే పోటీల్లో

# విశాఖ విద్యార్థుల ప్రతిభ



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** రాష్ట్ర స్థాయి వాడోకై కరాటే పోటీల్లో విశాఖ విద్యార్థులు ప్రతిబ కనబరిచారు. వంశీస్ కరాటే అకాడమీకి చెందిన విద్యార్థులు వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరచి విజయం సాధించారు. ఈ సందర్భంగా ఏయూ స్టూడెంట్స్ ఎఫైర్స్ డీన్ ఏయూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయమోహన్ విద్యార్థులను అబినందించారు. ఈ కార్యక్రమంలో విభాగం సిబ్బంది డాక్టర్ వాసుదేవ రాజు, అకాడమీ కోచ్ పాల్గొన్నారు. ర

# ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ పవర్ లిఫ్టింగ్‌లో యస్వంత్ ప్రతిభ

## సిల్వర్ మెడల్ సాధించిన యశ్వంత్

**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఆలిండి యా ఇంటర్ యూనివర్సిటీ పవర్ లిఫ్టింగ్ పురుషుల పోటలో కె. యశ్వంత్ విశేష ప్రతి భ కన బరిచారు. రాజస్థాన్ లో ఉదయ్‌పూర్ యూనివర్సిటీలో జరిగిన పవర్ లిఫ్టింగ్ 59 కిలోల విభాగంలో పోటీల్లో యశ్వంత్ సిల్వర్ మెడల్ సాధించారు. ఈ క్రీడాకారుడు డాక్టర్ ఎల్‌బీ కళాశాలలో విద్యా భ్యాసం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, రెక్టార్ కె. సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, ఏయూ స్టూడెంట్స్ అఫైర్స్ డీన్, ఏయూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ డైరెక్టర్ ఆచార్య ఎన్ విజయమోహన్ ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ ఎ. పల్లవి, యశ్వంత్‌ను అభినందించారు.






# దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డికి ఘన నివాళులు



**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో వైఎస్ఆర్‌సీపీ మెగా జాబ్‌మేళాకు వచ్చిన ఎంపీ వి. విజయసాయిరెడ్డిని ఆంధ్రా యూనివర్సిటీ జాయింట్ ఏక్షన్ కమిటీ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జాక్ అధ్యక్షుడు డాక్టర్ గండుబోయిన రవికుమార్ ఆయనకు ఖడ్గాన్ని బహుకరించారు. అనంతరం ఎంపీ విజయసాయిరెడ్డి ఏయూ వీసీ పి.వి.జి.డి ప్రసాదరెడ్డి రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళు లర్పించారు.

# ఏయూ క్రీడాకారులు ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ -2022కి ఎంపిక

**ఏయూ న్యూస్, ఏప్రిల్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం క్రీడాకారులు బెంగళూర్‌లో జరిగే ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ 2022కి ఎంపికైనట్లు ఏయూ వ్యాయామ విద్యా విభాగం, డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ ఆచార్య ఎన్. విజయమోహన్ తెలిపారు. ఈ నెల 16 నుండి వచ్చే నెల 3 వరకూ జరిగే ఖేలో ఇండియా పోటీలకు ఏయూ క్రీడాకారులు హాజరుకానున్నారన్నారు. బ్యాడ్మింటన్‌లో పురుషుల విభాగం పి. రెడ్డి, జి.ఎస్ వెంకట్, ఎస్. సంజీవరావు, ఏవీ సాయిహిదీప్, కె. వరప్రసాద్, పి. చంద్రగోపి, కె. కార్తిక్ ఎంపిక య్యారని తెలిపారు. టెన్నిస్ మహిళల విభాగం లో పి. శివానుజ, సాయిశ్రీ అనీష, లలిత సాయి ఎంపికయ్యారన్నారు. వెయిట్ లిఫ్టింగ్ పురుషుల విభాగంలో వి. నరసింహ నాయుడు, మహిళా విభాగం లో బి. రాజేశ్వరి, బి. నాని ఎంపికైనట్లు వెల్లడించారు. మహిళల కరాటే పోటీల్లో ఎం. గాయత్రి, బి. వాణి, ఎం. కృష్ణప్రియ, డి. లీలా వతి, ఎంపికైన ట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద రెడ్డి క్రీడాకారులను ప్రశంసించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం పలు క్రీడా పోటీల్లో పాల్గొని ప్రతి సాధించి ఖేలో ఇండియాకు ఎంపిక కావడం వర్సిటీకి ఎచీవ్‌మెంట్‌గా తెలిపారు. అలాగే రెక్టార్ ఆచార్య కె. సమత, జిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెచడ్ డాక్టర్ ఏ పల్లవి తదితరులు క్రీడాకారులను అభినందించారు.


డిపార్ట్‌మెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆచార్య ఎన్.విజయమోహన్

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422